GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 4-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


- చేవెళ్లలో చేరువలో ఘోర రోడ్డు ప్రమాదం..కరిగిపోయే కన్నీటి బాట
- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి
- రోడ్డును వెంటనే బాగు చేయాలి..లేకుంటే పాలకులు దిగిపోవాలి అంటూ ప్రజల నినాదాలు



# చిదిమేస్తున్న అతివేగం



## టిప్పర్, ఆర్ టి సి బస్సు ఢీ బస్సులో తెల్లారిన ప్రయాణికుల బ్రతుకులు



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు సమీపంలో సోమవారం ఉదయం 7 సమయంలో తాండూర్ నుండి 60 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఖా 34 నూ 6354 నెంబర్ గల తాండూర్ డిపోకు చెందిన బస్సు, చేవెళ్ల నుండి వికారాబాద్ రూట్ లో భారీ లోడ్ ( కంకర )తో వెళ్తున్న ౨+ 06 ౨ 3879 నెంబర్ గల టిప్పర్ లారీ ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఢీకొని ఒక్కసారిగా టిప్పర్ లారీ బస్సు పై ఒరిగింది. ఆ లారీలో ఉన్న కంకర బస్సు డ్రైవర్ వెనక లైన్ లో కూర్చున్న అందరిపై పడింది . ఆ దుమ్ము ధూళితో శ్వాస ఆడక బలమైన గాయాలు కావడంతో 19 మంది ప్రయాణికులు బస్సులోనే అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. టిప్పర్ లారీ డ్రైవర్ లారీలోనే ఇరుక్కుపోయి చనిపోయారు. ఈ బీజాపూర్ హైవే రోడ్డులో నిత్యం అనేక భయాందోళనకు గురయ్యే ప్రమాదాలే జరుగుతూ ఉన్నాయి .

క్రైమ్ మిర్రర్ (చేవెళ్ల )నవంబర్ 3

2లో

## కొల్లూరు డబల్ బెడ్ రూమ్స్ కాలని రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యమిస్తుంది.
- సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం
- రాష్ట్ర మంత్రు లు దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,
- తొందరపడి 2 బి హెచ్ కె ఇల్లు లబ్ధిదారులు అమ్ముకోవద్దు
- గౌతమ్, గృహ నిర్మాణ శాఖ ఎండి. పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

7లో

## తుక్కుగూడ మున్సిపాలిటీలో పరిశుభ్రతను పాటించని హొటళ్ల పై కొరడ...!

- తాజా టిఫిన్స్ హొటల్లో ఈగలతో దర్శనమిచ్చిన సాంబారు
- తాజా టిఫిన్స్, పిస్తా హౌస్ హొటల్ పై 10 వేలు జరిమానా విధించిన కమిషనర్ వాణి
- పరిశుభ్రతను పాటించని హొటళ్లకు నోటీసులు జారీ చేస్తాం : కమిషనర్ వాణి
- నిఘా వ్యవస్థ నిద్రిస్తే..... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.

9లో

# చిదిమేస్తున్న అతి వేగం


ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ప్రయాణికులు ప్రమాద స్థలానికి చేరుకొని, గత కొన్ని సంవత్సరాలుగా చేవెళ్లను ఏలుతున్న రాజకీయ నాయకులపై తీరుపై గరమయ్యారు. ఈ ప్రమాదానికి కారణం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రభుత్వ చీఫ్ వి పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ల నిర్లక్ష్యం తోనే ఈ రోడ్డు విస్తరణ కొనసాగకుండా ఉంది కాబట్టి ఈరోజు ఇంత మంది ప్రాణాలు గాలిలో కలిసాయి అంటూ తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రమాదం జరిగినప్పటి నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున రోధిస్తున్న సందర్భం అందరినీ కలచి వేసింది. తాండూర్ లోని యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కురుకుంట బంధప్ప లక్ష్మి దంపతులు ఈ ప్రమాదంలో మరణించారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలే ఈ పిల్లల ఆరోధనతో అందరి కళ్ళలో నీళ్లు తిరిగాయి. తాండూరులోని పెర్కంపల్లి గ్రామానికి చెందిన ఎల్లయ్య గౌడ్ ఈ ప్రమాదంలో ముగ్గురు చేతికి వచ్చిన బిడ్డలను కోల్పోయాడు. ముక్కు పచ్చలారని 40 రోజుల పసికందు కూడా ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల రోదనలు వర్ణాతీతంగా మారాయి. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి పై మృతిచెందిన వారి కుటుంబ సభ్యులు తిరగబడ్డారు అక్కడే ఉన్న పోలీసులు గొడవ జరగకుండా



చూసుకున్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెలుగంటి మధుసూదన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతదేహాలను పరిశీలించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపి, ప్రభుత్వం తరఫున అందాల్సిన పారితోషికం అందిస్తామని, అతి త్వరగా పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించాలని డాక్టర్లకు సూచించారు.

## శ్రీ మత్స్యగిరి నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఆర్డీవో శేఖర్ రెడ్డి ఎమ్మార్వో దశరథ

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం నందు తేది:31.10.2025 నుండితేది:05.11.2025 వరకు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు తేది:03.11.2025 సోమవారం, శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవం యాగ్నికులు శ్రీ సముద్రాల వెంకట రమణాచార్యులు, వేదపండితులు, అర్చకులచే అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించడమైనది. దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి దంపతులు శ్రీ స్వామివారికి తలంబ్రాలు, పట్టువస్త్రాలు అందజేశారు. శ్రీ స్వామివారి కళ్యాణం అనంతరం ద్రోణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డాన్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమైనదని, కళ్యాణానికి విచ్చేసిన భక్తజనులకు చిన్నకొండూరు వాస్తవ్యులు నర్సిరెడ్డి, జైపాల్ రెడ్డి, రమాదేవి దంపతులచే భక్తులకు అన్నప్రసాదకార్యక్రమం నిర్వహించడమైనదని దేవస్థానంకార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మహోత్సవంలో, కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి దంపతులు, చౌటుప్పల్ శేఖర్ రెడ్డి, మండల



రెవెన్యూ అధికారిదశరథ, ధర్మకర్తలు, కొడితాలకరుణాకర్, అర్రూర్ వెంకటేష్, రేఖల ప్రభాకర్, బండి రవికుమార్, గుండు జగన్ మోహన్ రెడ్డి, అంబాల ఊషయ్య, ఈతాప రాములు, జక్కల కేతమ్మ, మైసోళ్ళ వెంకటేశం, కొమిరెబాలేశ్వర్, కందుల శ్రీను, స్థానిక ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అర్చకులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఖమ్మంలో నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**

**-కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలి**

**-ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం లో నవంబర్ 15 న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు రాజీ చేసుకోవాలనుకునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి రాజ గోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమవారం పోలీసు బ్యాంకర్లు చిట్ ఫండ్ ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి రాజ గోపాల్ మాట్లాడుతూ లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్ ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు. యాక్సిడెంట్ భార్యాభర్తల వివాదాలు చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ న్యాయమూర్తులు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి వెంకటేశ్వర రావు నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు సంధ్యారాణి పోలీస్, ఎక్సైజ్ బ్యాంక్ అధికారులు న్యాయవాదులు చిట్ ఫండ్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

**-7,18,వార్డులలోకి వరద నీరు...**

**చౌటుప్పల్.నవంబర్ 03. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం భారీ వర్షం కురవడంతో 7,18 వార్డులలోకి భారీగా వరద నీరు ప్రవేశించింది. దీంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆదివారం ఉదయం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి 7,12,18 వార్డులలో మాజీ కౌన్సిలర్లతో కలిసి వరద నీరు పారే ప్రదేశాలను సందర్శించి పరిస్థితిని పర్యవేక్షించారు. కాలనీలలోకి వరద నీరు ప్రవేశించిన పరిస్థితిని అక్కడి కాలనీవాసులు చరవాణిలో మున్సిపల్ కమిషనర్ ను సంప్రదించి పరిస్థితిని వివరించగా ప్రజల చరవాణికి స్పందిస్తూ ప్రజా ప్రతినిధుల సమన్వయంతో వరదకు ఇబ్బంది పడే వారి ఇంటి పరిసరాలను, కాలనీలను తమ సిబ్బందితో పర్యవేక్షిస్తూ, సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షానికి తంగడపల్లి వనం పరిసర ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీరు ఏడో వార్డు నుంచి 18 వ వార్డులోకి భారీగా నీరు ప్రవేశించినట్లు కాలనీవాసులు వారికి వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి ఎదురు కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు. అనంతరం గాంధీ పార్క్ సమీపంలో డ్రైనేజీ కాలువను జెసిబి తో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నితీష్ కుమార్, నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వార్డు ఆఫీసర్ సునీత, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్, బిల్ కలెక్టర్, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డు పై సన్న బియ్యం అందుకున్నాం

- రేషన్ షాప్ ల వద్ద ఆనందోత్సవంగా కొత్త కార్డులు.
- తొలిసారి రేషన్ అందుకుని హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు.

**గండిపేట్ :**కాంగ్రెస్ ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డులు పొందిన లబ్దిదారుల ఆనందానికి అవదులు లేండా పోయాయి.దతొలిసారి రేషన్ షాపులో బియ్యం తీసుకున్న కుటుంబాలు 10 ఏళ్లుగా ఎదురు చుసిన కల నెరవేరిందంటూ సన్న బియ్యంతో హర్షం వ్యక్తచేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్లో పలువురు కొత్త కార్డు పొందిన పేద కుటుంబాలకు చెందిన ప్రజలు రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ అందుకున్నారు. ఈసందర్భంగా వారు నాటి కాగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనతో మళ్లీ అర్హులకు కార్డులు ఇచ్చారన్నారు. కనీసం రేషన్ కార్డులు కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు కూడా గత పాలకులు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు హామీల్లో అర్హులందరికి రేషన్ కార్డులు ఇస్తామన్న వాగ్దానం నిలబెట్టుకున్నారని మహిళలు అన్నారు. ఇందిర గృహ జ్యోతి కింద మాకు కరెంట్ ఫ్రీగా ఇస్తున్న



ప్రభుత్వం ఇప్పుడు కార్డులు ఇచ్చి సన్న బియ్యం అందిస్తుండడంతో తెలంగాణలో పేదల పాలిట ప్రజా పాలన కొనసాగుతుందనడానికి నిదర్శనమని చెప్పారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజా ప్రభుత్వం:పబ్బు రాజు గౌడ్

**చౌటుప్పల్.నవంబర్ 03. క్రైమ్ మిర్రర్ :**పేదల సొంతింటి కలను నెరవేర్చి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకం అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజా ప్రభుత్వమని మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ అన్నారు. సోమవారం మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు నామాని జయమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ , మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ , గ్రామ శాఖ అధ్యక్షులు



ఎర్రగుంట వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



**చౌటుప్పల్. నవంబర్ 03. క్రైమ్ మిర్రర్:** దేశ రక్షణ వ్యవస్థపై సైనికుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను జాతీయ రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందువుల పైన, భారత దేశ సైనికులపైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్ మీద ఉన్నటువంటి ప్రేమ పుట్టిన దేశం మీద లేకపోవడం సిగ్గుచేటన్నారు.గతంలో భారత సైన్యం యొక్క పోరాటాన్ని అవమానపరిచి మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి తెలంగాణ ప్రజలు చెప్పిన గుణపాఠమే కాంగ్రెస్ పార్టీకి కూడా ఏదో ఒక రోజు అదేగతి పడుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, దూదల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, యాస అశోక్ రెడ్డి,పబ్బతి శేఖర్ గౌడ్, కట్ట కృష్ణ, లగోని పాండు,పోట్టబత్తిని బాలరత్నం, పులిగిల్ల శ్రీనివాస్ చారి, అల్మాస్పేట గౌతమ్,గుర్రం రవీందర్, పాలాది పాండు,మద్దోదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత

**చౌటుప్పల్. నవంబర్ 03. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మసమాజ్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో వీరబాయి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసి రాష్ట్ర కో కన్వీనర్ రసాల వినోద్ యాదవ్, యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, ధర్మ సమాజ్ పార్టీ యాదాద్రి జిల్లా కన్వీనర్ ఎర్రోళ్ల క్రాంతి కుమార్, జిల్లా నాయకులు రాపోలు అశోక్ యాదవ్, చౌటుప్పల్ మండల్ నాయకులు రెడ్డపాక నరేష్, చెక్క సాయికుమార్, జోగు స్వామి, చరణ్ గౌడ్, శ్రీకాంత్, పులగిల్ల లింగస్వామి, శంకర్ లు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల చలో హైదరాబాద్ గోడపత్రిక ఆవిష్కరణ

**చౌటుప్పల్.నవంబర్ 03. క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 7న పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన భారీ నిరసన దీక్ష కొరకు "చలో హైదరాబాద్"విజయవంతం కొరకు గోడపత్రికలను, బ్రోచర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల శాఖ అధ్యక్షులు భీమిడి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్యలు సోమవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పెన్షనర్ల సమస్యల సాధనకై చేపట్టిన భారీ నిరసన దీక్షల్లో అందరూ పెన్షనర్లు పాల్గొనాలని తెలిపారు. అదేవిధంగా పెన్షనర్లకు నగదు రహిత ఉద్యోగుల ఆరోగ్య పథకంలో సేవలు అందించాలని, పెన్షనర్లకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ ఏక మొత్తంలో చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న కరువు భత్యం బకాయిలు చెల్లించాలని వారన్నారు. 01 జూలై 2023 నుండి పే రివిజన్ కమీషన్ అమలు చేస్తూ బకాయిలు చెల్లించాలన్న న్యాయమైన కోరికల సాధనకై చేపట్టిన భారీ నిరసన దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆర్థిక కార్యదర్శి బడుగు శ్రీరాములు, ఉపాధ్యక్షులు నారగోని కృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. బిక్కు నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బద్దం వసంత, ముఖ్య నాయకులు చొల్లేటి రాజయ్య, బాతరాజు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.





# ఆయిల్ ఫామ్ పంట పై అవగాహన సదస్సు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్దేశంతో మండలంలోని నాలుగు సెక్టార్ల రైతు వేదికలలో ఉద్యాన శాఖ మరియు కేవెన్ బయోసైన్సెస్ కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు, ధాన్యం కొనుగోలు సెంటర్ ఇంచార్జిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సుకు ఉద్యాన శాఖ అధికారి లావణ్య హాజరై ఫామ్ ఆయిల్ మొక్క సాగు విధానం, నీరు మరియు ఫర్టిలైజర్ యాజమాన్యాలకు చీడపీడల పట్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వివరాలను ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులకు వివరించి మరిన్ని వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతీ ధాన్యం కొనుగోలు సెంటర్ ఇంచార్జ్ లు తప్పనిసరిగా 20ఎకరాలు చేపించాలని అందుకు సంబంధించిన రైతు పొలం పట్టా, వన్ బీ, ఆధార్, బ్యాంక్ పాస్ బుక్, పాస్ ఫోటో (డాక్యుమెంట్స్) డిడి అమౌంట్ ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి అందజేయాలని తెలిపారు. ఫీల్డ్ ఆఫీసర్ సాంబశివరావు మాట్లాడుతూ ఆసక్తి ఉన్న రైతులతోపాటు మిగతా రైతులకు అవగాహన కల్పించి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. సాగు పొలానికి నీరు, రోడ్డు, పట్టా తప్పనిసరిగా ఉండేలా చుడాలన్నారు. ఈ అవగాహన సదస్సులో మండలంలోని మంగపేట, తిమ్మంపేట, రాజుపేట, కత్తిగూడెం రైతువేదికలలో క్లస్టర్ ఏఈఓ లు మరియు ఎఫ్పిఒ, జిసిసి, ఐకెపి, మ్యాక్స్, పిఎసిఎస్ సెంటర్ ఇన్చార్జి లతోపాటు రైతులు పాల్గొన్నారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి



**హైదరాబాద్, నవంబర్ 03(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ అబ్సిగూడ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక చేవెళ్ల బస్సు ప్రమాద సంఘటనపై స్పందిస్తూ రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజీ సమీపంలో ఆర్టీసీ బస్సు కంకర టిప్పర్ ఢీకొని జరిగిన రోడ్డు ప్రమాదం ఎంతో విషాదకరమని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. రోడ్డు ప్రమాద దుర్ఘటనలో 24 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం ,మృతుల కుటుంబాలకు ప్రభుత్వం 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు ,గాయాలపాలైన వారిని తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లకు సూచించిన గోపి రజక. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు.

# అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి పాటుపడుతా: నకిరేకంటి మురళి కృష్ణ

- అంగన్వాడి కేంద్రానికి ఆట వస్తువులు అందజేత
- నకిరేకంటి మురళి కృష్ణ
- అభినందించిన అంగన్వాడి టీచర్,కార్యదర్శి,గ్రామస్తులు





**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు మండలంలోని సోలిపురం గ్రామానికి చెందిన యువ నాయకుడు నకిరేకంటి మురళి కృష్ణ ,పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే తపనతో గ్రామంలో సేవా కార్యక్రమాలు , తమ సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ గ్రామస్తులతో మమేకమై ముందుకు వెళ్తున్నారు..సోమవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు సంబంధించిన ఆట వస్తువులు, పలకలు ,మ్యాట్లు చాపలు నకరికంటి మురళి కృష్ణ తమ సొంత ఖర్చులతో కొనుగోలు చేసి గ్రామ ప్రజలతో కలిసి అంగన్వాడీ కేంద్రానికి వస్తువులు అందజేశారు.. ఈ సందర్భంగా. మురళీకృష్ణ ను అంగన్వాడి టీచర్ కళమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి భరత్ గ్రామస్తులు అభినందించారు. అనంతరం.. నకరికంటి మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి ముందు ముందు తనవంతుగా తోడ్పాటును అందిస్తానని ,గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు..గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు. గ్రామస్థులు,విద్యార్థులు,యువకులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిని కలిసిన కడ్తాల్ రైతులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన 765కేవీ బీదర్ – మహేశ్వరం పవర్ గ్రిడ్ బాధిత రైతులు తమకు న్యాయం చేయాలని శ్రమశక్తి భవన్, న్యూఢిల్లీలో కేంద్ర విద్యుత్ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు 765కేవీ బీదర్ – మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న హై టెన్షన్ విద్యుత్ వలయాల వలన రైతులకు జరుగుతున్న నష్టాన్ని, అన్యాయాన్ని గురించి కేంద్రమంత్రికి వివరించినట్లు తెలిపారు. 765కేవీ బీదర్ – మహేశ్వరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విద్యుత్ లైన్ ఏర్పాటు యొక్క వివరాలను రైతుల ద్వారా సేకరించిన కేంద్ర మంత్రి సంబంధిత పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షించి రైతులకు న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పిప్పల వెంకటేష్, కడారి రామకృష్ణ, గూడూరు పెంటారెడ్డి, గూడ పర్వతాలు, జెల్ల శివరామకృష్ణ, క్యామ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

- మేళ్లచెరువు కట్టపై గండి పూడ్చివేత





**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 03(క్రైమ్ మిర్రర్):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నారాయణపురం మండలంలోని మేళ్లచెరువు నిండిపోయి, చెరువు కట్టపై ప్రమాదకరమైన గండి ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించి గండిని పూడ్చే చర్యలు చేపట్టి పంటలు రక్షించేలా ముందడుగు వేశారు. ఈ కార్యక్రమం రాజగోపాల్ రెడ్డి సూచనలతో, సహకారంతో పూర్తి చేయడం జరిగింది. రైతులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమమే మా లక్ష్యం %–% సమస్యలపై వేగవంతమైన స్పందనకు ఇది ఒక చిన్న ఉదాహరణ. ఈ కార్యక్రమంలో అధికారులు ,నాయకులు: ఇరిగేషన్ ఏఈ జానయ్య, నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్ర రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు చిమిర్యల మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి ,కత్తుల లక్ష్మయ్య, వెలిజాల రామచంద్రం, వెంకటరెడ్డి, కేసాని దిలీప్, ఎర్ర సైదులు, దొల నవీన్ తదితరులు పాల్గొన్నారు

# నేడు ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక

**నూతనకల్ ఎంపిడిఓ పి.సునిత**



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీకి సంబంధించి నేడు నూతనకల్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి. సునీత ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు జరిగిన ఉపాధి పనులపై సెప్టెంబర్ 23 నుంచి నవంబర్ 2 వరకు సోషల్ ఆడిట్ బృందం తనిఖీ చేసింది. నేడు జరిగే సామాజిక ప్రజా వేదికలో కూలీలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈనాటి కార్యక్రమంలో ఏపీఓ మామిడి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలోజు పుల్లయ్య చారి మృతి బాధాకరం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి
- కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పోలోజు పుల్లయ్య చారి వృత్తిరీత్యా గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ వెళుతూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు కొద్దిరోజులుగా మృత్యువుతో పోరాడుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. వారి కుటుంబాని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచాల ఇమాలి, ఎండి ఆజారుద్దీన్, పెద్దగోని వెంకటేష్, పోలోజు మధుచారి తదితరులు పాల్గొన్నారు





# శ్రీమత్స్యగిరిగుట్ట ఘాట్ రోడ్ కు ఇరువైపుల నిర్మించిన రేలింగ్ ని ప్రారంభించిన ఎంపీ చామల

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు తేది:31.10.2025 నుండితేది:05.11.2025 వరకు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా తేది:03.11.2025 సోమవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని అనంతరం ఎంపీ నిధుల ద్వారా మంజూరైన 10 లక్షల నిధులతో ఘాట్ రోడ్డుకు ఇరువైపుల నిర్మించిన రేలింగ్ ను ఆవిష్కరించడమైనది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,ధర్మకర్తలు,కొడితాలకరుణాకర్,అర్రూర్ వెంకటేష్,రేఖల ప్రభాకర్,బండి రవికుమార్,గుండు జగన్ మోహన్ రెడ్డి, అంబాలఊషయ్య,ఈతాపరాములు,జక్కల కేతమ్మ, మైసోళ్ళ



వెంకటేశం ,కొమిరె బాలేశ్వర్, కందుల శ్రీను, స్థానిక ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అర్చకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ సవాల్ కి మాధవరం కృష్ణారావు ప్రతి సవాల్

- కేంద్ర సంస్థలైన రాష్ట్ర సంస్థలైన సిట్టింగ్ జడ్జి తో అయినా విచారణకు సిద్ధం
- పేదల ఇల్లు కూలిస్తే హైడ్రా కరెక్ట్... మీ భూములను కులుస్తే హైడ్రా తప్పా.?
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సవాల్ కు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రతిసావాళ్లు విసిరారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సంస్థలైన రాష్ట్ర సంస్థలైన సిట్టింగ్ జడ్జి తో అయినా విచారణకు సిద్ధంఅని అన్నారు.అరికెపూడి గాంధీ కాదు అబద్ధాల గాంధీ అని, అబద్ధాలతో పబ్బం గడుపుతున్న గాంధీ నిజాలు నిగ్గు తీర్చడానికి నేను సిద్ధమని అన్నారు.నా ప్రతి పైసా ప్రాపర్టీ పై ఎలాంటి విచారణకైనా సిద్ధమని, మీరు చెప్పిన నా ఇల్లు, కాలేజీ విచారణ జరిపించుకోవచ్చునని అన్నారు. ఒక ఎమ్మెల్యే వియ్యంకుడు పై మీడియాలో వచ్చిన కథనాలు. ఆ ఎమ్మెల్యే ఎవరు అతని పై విచారణ జరిపిద్దామని అన్నారు. నేను పార్కు కోసం, నీరు పేద ప్రజలకు పట్టాలు ఇప్పించామని తెలిపారు. వాసవి కి సంబంధించిన ల్యాండ్ ప్రభుత్వ ఎర్రస్ (వేలం) పెట్టీ ప్రజా ఉపయోగ నిమిత్తం ఇప్పించామని అన్నారు. నీ ప్రభుత్వం ఉంది నేను ప్రతిపక్షం, ముఖ్యమంత్రికి మాపై పూర్తి విచారణ జరిపించాలని అప్పీలు చేసుకుంటున్నాను అని అన్నారు. రాజకీయంలో పిల్లల గురించి మాట్లాడితే బాగుండదని, నా కొడుకు గురించి నీవు మాట్లాడవు కానీ నేను నీ కొడుకు గురించి పిల్లల గురించి మాట్లాడను అని అన్నారు. నీకు చిత్త శుద్ధి ఉంటే విచారణ జరిపించుకోవచ్చునని అన్నారు. మీ పాత్ర లేకుండా సర్వే నంబర్ 57 ప్రైవేట్ అవుతుందా..? మీ నియోజకవర్గం లో నందమూరి తారక రామారావు జయంతి కి పర్మిషన్ ఇవ్వలేదు, నేను దగ్గరుండి నా నియోజకవర్గం లో అనుమతి ఇప్పించానని, ఎన్టీఆర్ చిన్న అబ్బాయి నీ అడగండి..అలాంటి ఎమ్మెల్యే ను నేను అని అన్నారు.సీలింగ్ ల్యాండ్, మఠం ల్యాండ్, కెపిహెచ్బి ల్యాండ్ ల పై విచారణకు సిద్ధం అని, నేను భయపడే బిడ్డని కాదు, గాంధీ ఎస్టేట్ ఎవరిది విచారణ జరిపిద్దామన్నారు.అభివృద్ధి కోసం వేళ్ళను అంటవు వెళ్ళి చేసింది ఏం ఉంది..??డబుల్ బెడ్ రూం ఇప్పించావా ? రెండేళ్ల నుండి నువ్వు ప్రజలకు చేసింది ఏమిటని ప్రశ్నించారు.

### హైడ్రా కమిషనర్ చెప్పింది తప్పా..?

హై కోర్టులో నీకు వ్యతిరేకంగా హైడ్రా ఎందుకు పోరాడుతుందని అన్నారు. పేదలది కూల్చితే హైడ్రా కరెక్టు%ా%నీ భూములను కూల్చితే హైడ్రా తప్పు అవుతుందా..? ఆది నిరూపించు కోవాల్సిన బాధ్యత మీకు ఉందిని తెలిపారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి ఫ్రీ లంచ్ పేరిట అనుమతి లేని ప్లాట్లను అమ్మింది ఎవరు, దొంగ ఎవరు, బిఆర్ఎస్ పార్టీ మోస పోయిందని, ఇలాంటి వాళ్ళతో కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తగా ఉండాలని హిత బోధ చేశారు.

# పెన్షనర్ల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఈనెల 7వ తేదీన హైదరాబాదులో జరిగే పెన్షనర్ల ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులసంఘం మండల శాఖ అధ్యక్షుడు బాశనపెల్లి మల్లయ్య కోరారు. సోమవారం నూతనకల్ లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న బెనిఫిట్ లను వెంటనే విడుదల చేయాలని, నగదు రహిత వైద్య చికిత్స అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎ.సత్యనారాయణ, ఎ.నారాయణ రెడ్డి,బందు కృష్ణయ్య, ఇమామ్ అలీ, వై. సత్యనారాయణ,ఎం. లక్ష్మయ్య,మారపంగు జగన్ మెహన్ రావు,ఐతరాజు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రాజెక్ట్ కు ఎన్ని అడ్డంకులు వచ్చినా తొలగించుకుంటూ పూర్తి చేస్తాం...

## తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి...

## డిసెంబర్ 31 నాటికి తండావాసులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు పూర్తి చేస్తాం : ముఖ్యమంత్రి



**దేవరకొండ టౌన్ నవంబర్ 03 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ ఎల్ బి సి) టన్నెల్ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఎన్ని అడ్డంకులొచ్చినా తొలగించుకుంటూ ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనుల కోసం నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తల నేతృత్వంలో అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద ముఖ్యమంత్రి సమక్షంలో హెలికాప్టర్ ద్వారా హెలిబోర్న్ ఏరియల్ ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ సర్వే ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక శాసనసభ్యులతో కలిసి ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు.రెండు దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న ఈ ప్రాజెక్టును మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి చేపట్టాం. ఆ క్రమంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మిగిలిపోయిన 9.8 కిలోమీటర్ల పనుల కోసం ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు, టన్నెల్ నిర్మాణాల్లో అనుభవం కలిగిన ఆర్మీ అధికారుల సేవలను వినియోగించి ముందుకు వెళుతున్నాం.ఎన్జీఆర్ఐ నేతృత్వంలో నిర్వహిస్తున్న సర్వే వల్ల భూగర్భంలో 800 నుంచి 1000 మీటర్లలోపు ప్రతి 2.5 మీటర్లలో రాయి, నీటి ప్రవాహాలకు సంబంధించిన పరిస్థితి ఎలా ఉందన్నది తెలుస్తుంది. ఈ ప్రాజెక్టు ప్రాంతమంతా టైగర్ రిజర్వ్ ఉంది. పర్యావరణం విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రావిటీ ద్వారా 30 టీఎంసీలను 3 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు సరఫరాకు ఉద్దేశించిన ఈ ప్రాజెక్టుకు 1983 లో పునాది పడినప్పటికీ ఆ తర్వాత రెండు దశాబ్దాల పాటు పనులు జరగలేదు. తిరిగి 2004 లో నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాజెక్టు టన్నెల్-1, టన్నెల్ 2 పనులు ప్రారంభమయ్యాయి. గ్రావిటీ ద్వారా నీటిని తరలించే ఈ ప్రాజెక్టు 44 కి.మీ టన్నెల్ కోసం ఆనాడు దాదాపు 33 కి.మీ పూర్తి చేయగా, గత ప్రభుత్వ హయాంలో దశాబ్దకాలం ఈ ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రాజెక్టును ప్రారంభించిన నాడు ప్రపంచంలోనే అత్యంత అధునాతన టన్నెల్ బోర్ మిషన్ ఉపయోగించి ప్రయోగాత్మకంగా పనులు చేపట్టారు. దేశంలోనే ఇదొక అత్యుత్తమ ప్రాజెక్టు. 44 కి.మీ టన్నెల్ ప్రాజెక్టు ప్రపంచంలోనే మరెక్కడా లేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు మంచి పేరు రావడమే కాకుండా నయా పైసా ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని సరఫరా చేయొచ్చు. ప్రస్తుతం ఏఎంఆర్ ప్రాజెక్టు ద్వారా తరలిస్తున్న నీటికి కేవలం విద్యుత్ చార్జీల కోసం ఏటా 500 కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. గడిచిన పదేండ్లలో కేవలం విద్యుత్ చార్జీలే 5 వేల కోట్లు చెల్లించాం. ఎస్-ఎల్బీసీతో పాటు కృష్ణా నదిపై బీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్ లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వల్ల సాధించుకున్న తెలంగాణ లక్ష్యం నెరవేరలేదు. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయని కారణంగా మన వాటా మనం వాడుకోలేకపోయాం. నికర జలాల హక్కులు కలిగినప్పటికీ పదేండ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకపోవడంతో తెలంగాణలోని ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు అభ్యంతరం చెబుతోంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్ఎల్బీసీని పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్లినప్పుడు ఊహించని ప్రమాదం సంభవించింది. మాకెంతో బాధ కలిగించింది. ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకున్నాం. అందుకే అనుభవం, అత్యంత నైపుణ్యం ఉన్న వారిని ఇక్కడికి రప్పించాం. ప్రాజెక్టును పూర్తి చేయడానికి భారత సైన్యం నుంచి కూడా అధికారిని డిప్యుటేషన్‌పై తెచ్చుకున్నాం.ఈ క్రమంలో టన్నెల్ పనులను ముందుకు తీసుకెళ్లడానికి భూగర్భంలో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయడానికి ఈ సర్వేను చేపట్టాం. పైగా అదనంగా పైగా ఖర్చు లేకుండా ఆనాడు వేసిన అంచనాలతోనే ఈనాడు పనులు పూర్తి చేయనున్నాం. నీటి పారుదల ప్రాజెక్టుల విషయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు ఇప్పటికే తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. ఇప్పుడు పూర్తి చేసుకోలేకపోతే మరెప్పుడూ పూర్తి చేసుకోలేం. ఎన్ని అడ్డంకులొచ్చినా తొలగించుకుంటూ దీన్ని పూర్తి చేసుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. నిధులకు ఎలాంటి ఆటంకం లేదు. గ్రీన్ చానెల్ ద్వారా మంజూరు చేస్తాం.ప్రాజెక్టు పనులను పూర్తి చేయడానికి మర్లపాడు తండా, కేశీ తాండా, నక్కలగండి తాండా వాసులకు డిసెంబర్ 31 నాటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు పూర్తి చేస్తాం. ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న వారికి ఎలాంటి నష్టం లేకుండా ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది.. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక శోభ

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక సోమవారం శోభ నెలకొంది. ఆలయానికి తెల్లవారుజామునుండే భక్తులు పోటెత్తారు. స్వామి వారిని దర్శించుకునేందుకు సుమారు పదివేల మంది భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయాల ప్రాంగణంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీప పూజలు నిర్వహించారు. స్వామివారికి ఐదు మంది అర్చకులు విశేష అభిషేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విధాలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు నలుగురు అన్నదాతలు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు గండేటి శ్రీరాములు గౌడ్ స్వరూప, గోపులారం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ నర్సింహారెడ్డి, వివంత దెవలపర్స్ నవ్య రమణయ్య వెంకటస్వామి, ఎన్కేపల్లి గ్రామానికి చెందిన మానస మాణిక్ రెడ్డి, అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదాతలను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. ఆలయ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఉన్నారు.





# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, నవంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ను భారీ మెజారిటీతో గెలిపించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సోమవారం ఎర్రగడ్డ డివిజన్ స్థానిక నాయకులతో కలిసి బూత్ నంబర్ 392 లో సిద్దిపేట నుండి పరిశీలకులుగా వచ్చిన మున్సిపల్ చైర్మన్ రాజ నర్సు, వారి బృందంతో కలిసి బస్తీలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతా గోపీనాథ్ కి భారీ మెజారిటీ లో గెలిపియాలని ప్రచారం చేశారు. అనంతరం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎలాంటి లాభాలు లభించలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు స్పందిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే అభివృద్ధి కొనసాగిందని, తద్వారా వచ్చే ఉపఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి మళ్లీ ఓటు వేయాలని తాము సంకల్పించామని తెలిపారు.

# గత టిఆర్ఎస్ పాలకులు ఎవరికి వారు రాష్ట్రాన్ని దోచుకున్నారు

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి బండి రమేష్

**కూకట్ పల్లి, నవంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఓపెన్ ఇక అవినీతికి అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరాటమని గత బిఆర్ఎస్ పాలకులు ఎవరికివారు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని దీన్ని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి తప్పనిసరిగా గెలవాలని సూచించారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బాగా చదువుకున్న, సేవా భావం ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. విస్తృతంగా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్, మేకల రమేష్, కుక్కల రమేష్, సతీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, మోయినుద్దీన్, మల్లేష్ గౌడ్, హనుమంతరావు, జమీర్, జమీల సురేఖ తదితరులు పాల్గొన్నారు.



# కొల్లూరు డబల్ బెడ్ రూమ్స్ కాలని రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 03:** కొల్లూరు కాలనీ ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధ్యక్షతన కొల్లూరు టు బి హెచ్ కె కాలనీలో వి ఎస్ టి కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రూ.8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ... కొల్లూరు టు బి హెచ్ కె కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్ష మంది ప్రజలు టు బిహెచ్ కె కాలనీలో నివాస ఉండేందుకు విలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటు కు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీ నుండి నాంపల్లి చార్మినార్ హైదరాబాద్ వైపు బస్సులు సౌకర్యం లేదని కాలనీవాసులు తెలపడంతో నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కాలనీలో రూ 8 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పాఠశాల భవన నిర్మాణానికి వి ఎస్ టి కంపెనీ ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈనెల 10 నుంచి సన్నబియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ,పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేస్తామని దీనికోసం తమ హౌసింగ్ శాఖకు చెందిన భవనాన్ని పోలీసు శాఖకు ఇస్తామని పేర్కొన్నారు .ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు. వారం రోజులలో కాలనీలో పోలీసు పోస్టు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు పనిచేయని సీసీ కెమెరాలు వెంటనే మనుమతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని అన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన



కుటుంబాల చెందిన సుమారు లక్ష మంది ప్రజలు కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. సంక్రాతి కి కాలనీలో ఆరు పడకగదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.

**తొందరపడి లబ్ధిదారులు ఇల్లు అమ్ముకోవద్దు : గౌతమ్ గృహ నిర్మాణ శాఖ ఎండి.**

టు బి హెచ్ కె కాలనీలో ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు తొందరపడి తమ ఇండ్లను అమ్ముకోవద్దని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ అన్నారు. తొందరపడి లబ్ధిదారులు తక్కువ ధరకు తమ ఇండ్లను అమ్ముకుంటే భవిష్యత్తులో ఈ కాలనీ అభివృద్ధి చెందుతుందన్నారు. కాలనీలో ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి వెనుకడుగు వేయడం లేదన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీస్ లు నడపడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి తెలిపారు. ఈ కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇల్లు బహిరంగ మార్కెట్లో 40 లక్షల పెట్టిన దొరకదని ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఎండి తెలిపారు.

**కాలనీ అభివృద్ధికి ప్రతిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం : పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.**

కొల్లూరు టు బి హెచ్ కె కాలనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు సహకారంతో కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కొల్లూరు టు బి హెచ్ కె కాలనీ రూపురేఖలే మారిపోతాయన్నారు. కార్పొరేట్ కంపెనీలు అందించే సిఎస్ఆర్ నిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో కాలనీలో ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కాలనీలో ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకున్న కలెక్టర్ తెలిపారు. విద్యా వైద్య సౌకర్యాల మెరుగులో భాగంగా 60 గదులతో ఉన్నత పాఠశాల నిర్మాణం పనులు 28 కోట్లతో ప్రారంభించడంతో రూ. 8 కోట్లతో ప్రారంభించడంతో పాటుపాటు, డైనింగ్ హాల్ ఏర్పాటు, కాలనీలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, 24 గంటల పాటు సీసీ కెమెరాలు




నియంత్రణ నీడలో కాలనీ ఉండేలా చర్యలు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాలకు సులువుగా వెళ్లి వచ్చేందుకు విలువ బస్సు సర్వీసులను నడిపేలా చర్యలు తీసుకోవడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు పోలీస్ అవుట్ పోస్ట్ లాంటి అన్ని వసతులు టు బిహెచ్కె కాలనీలో ఏర్పాటు అయ్యేలా ప్రతిష్ట ప్రణాళికతో కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు కలెక్టర్ తెలిపారు . అంతకుముందు తెల్లాపూర్ టు బి హెచ్ కే కాలనీ లో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ పి ప్రావీణ్య లతో కలిసి పరిశీలించారు. ఈకార్యక్రమం లో గృహ నిర్మాణ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, మంత్రులు అంతా నవీన్ యాదవ్ కు అండగా ఉంటాం

**ఇచ్చిన ప్రతి హామీ అమలుపరిచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.... మంత్రి జూపల్లి కృష్ణారావు**

**అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, నవంబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ లో అపార్ట్మెంట్ లలో తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని, విద్యావంతుడు, యువకుడు, స్థానికుడు ఉత్సాహంగా పని చేసే వ్యక్తి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల సదా శివాయదవ్, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, అనూష,రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, బూత్ కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# చౌటుప్పల్ లో రాష్ట్రస్థాయి రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్షిప్

- ఘనంగా పదవ అంతర్ జిల్లా రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్షిప్
- అంబిటస్ ది స్కూల్ చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి
- ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేత
- రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి మల్లారెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 2. క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ అంతర్ జిల్లా రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్షిప్ - 2025 పోటీలను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో ఉన్న అంబిటస్ ది స్కూల్ యాజమాన్యం వారి సహకారంతో ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలకు రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల నుంచి అండర్ 14, 16, 19 బాల బాలికల విభాగంలో 20మంది సైక్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు. అంబిటస్ ది స్కూల్ యాజమాన్యం వారి భాగస్వామ్యంతో నిర్వహించిన సైక్లింగ్ పోటీలను చిట్యాల మండలం, గుండ్రాంపల్లి గ్రామ పరిధిలోని జేబీ ఇన్ఫ్రా నేచర్ వ్యాలీ లో సైక్లింగ్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అంబిటస్ ది స్కూల్ లో అందజేశారు. ఈ కార్యక్రమానికి కుంచారం జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఒలంపిక్ సంఘ కార్యదర్శి పి. మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జె బి ఇన్ఫ్రా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేందర్, అంబిటస్ ది స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ







కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రమేష్, దత్తాత్రేయ, ధనుంజయ్, పాషా, మనోహర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా పాలాది చైతన్య కుమార్**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పద్మశాలి సంఘం నూతన కమిటీని సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మీర్పేట్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా నియమితులైన పాలాది చైతన్యకుమార్ పద్మశాలి సంఘ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని కుల బాంధవులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా సంఘం తరపున అండగా ఉంటామని అంతేకాకుండా పద్మశాలి లందరూ అన్ని రంగాలలో కూడా ఎదగాలని తెలిపారు. అనంతరం మీర్పేట్ పద్మశాలి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గంజి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలిల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని మీర్పేట్ పద్మశాలి సంఘం 2023లో ఏర్పాటు చేశానని, పాలది చైతన్య యువకుడని, కుల సంఘానికి సేవచేయడానికి ఆసక్తిగా ఉన్నాడని గమనించి అతనికి సంఘం అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. నూతన కమిటీలో కమిటీలో సెక్రెటరీగా గద్దె బాలరాజు, కోశాధికారిగా గద్దె సుధాకర్ ఎన్నికయ్యారు.





# గర్దాసు చంద్రకళ దశదిన కార్యక్రమానికి హాజరైన

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**

**కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గర్దాసు చంద్రకళ దశదిన కార్యక్రమం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంద యాదయ్య యాదవ్, గునీగంటి రాజు గౌడ్, ఏలే సతీష్ నేత, కమ్యూనిస్టు పార్టీ నాయకులు రుద్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 03(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా : సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి జంగయ్య(బద్రి) మాతృమూర్తి నాతి వెంకటమ్మ అనారోగ్య కారణంతో గత పది రోజులు క్రితం మరణించడం జరిగింది.సోమవారం జనగాం గ్రామంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు గౌడ్ హాజరై కీ.శే. వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కా లేక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగల సైదులు గౌడ్,పొలగొని వెంకటేశం, బొల్లెపల్లి భిక్షం,మంచాల దశరథ,టేకుమట్ల యాదగిరి,ఐతరాజు రాజు,నాతి నరేష్ గౌడ్,బొంగు నవీణ్ గౌడ్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఈనెల 7వ తేదీన హైదరాబాదులో జరిగే పెన్షనర్ల ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులసంఘం మండల శాఖ అధ్యక్షుడు బాశనపెల్లి మల్లయ్య కోరారు. సోమవారం నూతనకల్ లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న బెనిఫిట్ లను వెంటనే విడుదల చేయాలని, నగదు రహిత వైద్య చికిత్స అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎ.సత్యనారాయణ, ఎ.నారాయణ రెడ్డి,బందు కృష్ణయ్య, ఇమామ్ అలీ, వై. సత్యనారాయణ,ఎం. లక్ష్మయ్య,మారపంగు జగన్ మెహన్ రావు,ఐతరాజు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వీర్లపల్లి శంకర్ వ్యూహంపై ఫిదా

**ఎమ్మెల్యే శంకర్ గ్రౌండ్ రిపోర్ట్, వ్యూహ, ప్రతి వ్యూహాలపై టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశంసలు**

**షాద్ నగర్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరి కళ్ళు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపైనే ఉన్నాయి.. అధికార ప్రతిపక్ష విపక్ష పార్టీల మధ్య జరుగుతున్న రసవత్తరమైన ఈ పోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎట్టి పరిస్థితిలోనైనా గెలిపించాలని గట్టిపట్టుదలతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో మంత్రులకు ఎమ్మెల్యేలకు కీలక నాయకులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పిన సంగతి విధితమే. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యూసఫ్ గూడ డివిజన్ లో అత్యంత క్రియాశీలకంగా వందకు పైగా బూతులు ఉన్నాయి. అయితే దాదాపు మెజార్టీ బూతులలో షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఇన్చార్జిగా ఉన్నారు. ఇక్కడ ఉప ఎన్నికల ప్రచార బాధ్యతలు వీర్లపల్లి శంకర్ చేపట్టిన నాటి నుండి ప్రతిరోజు సదర్ ప్రాంతంలో బూతుల వారిగా మద్దతు కూడగట్టడానికి ప్రచారం హోరాహోరీగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కేటాయించిన ప్రాంతాలలో పూర్తి నెట్వర్క్ తన చేతుల్లోకి తీసుకోవడం, అదేవిధంగా పేపర్ వర్క్ కూడా చాలా పకడ్బందీగా నిర్వహించడం తదితర అంశాలను పిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశం సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రత్యేకంగా హాజరు కావడంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన అంచర్ల పనితీరును ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గంలో బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న ఎన్నికల ప్రచార పనులను చూసి మిగతా నేతలు కూడా పకడ్బందీ వ్యూహాలు చేపట్టాలని ఈ సందర్భంగా సమావేశంలో సూచించారు. ముఖ్యంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అదేవిధంగా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పనితీరును అందరి ముందు ప్రశంసించారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి: కార్పొరేటర్

శేరిలింగంపల్లి డివిజన్ లోని నెహ్రూనగర్ బస్తీ దవాఖానలో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటిషన్ శిక్షణ కోర్స్ ఇన్స్టిట్యూట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జన శిక్షణల ద్వారా ఉపాధి మార్గాలను ఎంచుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కార్పొరేటర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో బ్యూటిషన్ శిక్షణ నేర్చుకునే మహిళలకు తన వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తానని హామీ ఇచ్చారు. బస్తీ దవఖానాలోని పై ఫ్లోర్ లో బ్యూటిషన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కు వెసులుబాటు కల్పించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి జన శిక్షణ సంస్థాన్ వారు శిక్షణ పొందే మహిళలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రాంమోహన్ రెడ్డి, ప్రోగ్రామ్ అసోసియేట్ స్వప్న రెడ్డి, వహీద్, టీచర్ ఇర్ఫాన, తన్వీర్ బేగం, మహేందర్ సింగ్, జగదీశ్, సర్వేష్ కుమార్, షబాజ్, సంపత్, జన శిక్షణా సంస్థాన్ సిబ్బంది, శిక్షకులు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన తెలుగుదేశం నాయకులు

**నియోజకవర్గ బాధ్యులు కొండబాల కరుణాకర్**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం పాలేరు నదీ ప్రవాహక ప్రాంతాల్లో ని పొలాలను ఇసుక మేటలతో నిండిన పొలాలను ఆ పార్టీ నియోజకవర్గ భాద్యులు కొండబాల కరుణాకర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లా నాయకులు గడిపూడి వెంకటేశ్వరరావు మరియు మండల నాయకులతో కలిసి దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు గత నాలుగురోజుల క్రితం భీభత్సం సృష్టించిన మొంథా తుఫానుకి దెబ్బతిన్న , పత్తి , వరి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు తుఫాను కారణం తీవ్రంగా నష్టపోయారని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాలో తీవ్ర నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు నష్ట పోయిన ప్రతి యకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆరు గాలం కష్టపడి చేతికొచ్చిన పంటలు నీటి పాలు కావటంతో రైతులు తెలుగుదేశం నాయకులకు వారి సమస్యలు చెప్పుకొని కంటతడి పెట్టారు ,నాయకులు వారిని సముదాయించి ప్రభుత్వం దృష్టికి మరియు రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి దృష్టి కి తీసుక వెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్. కమిటీ చైర్మన్ సూరపనేని రామక్రిష్ణ , నాయకులు అరెకట్ల కొండలరావు , నల్లమాస మల్లయ్య , నల్లమోతు సత్యనారాయణ , అక్కినేని నాగేశ్వరరావు , వీసం శ్రీనివాస్ , కోలేటి మస్తాన్ రావు , రామచంద్రాపురం మాజీ సర్పంచ్ దుద్దిళ్ల గోపాలరావు గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని బడేమియా , మల్లెంపాటి లహరిన్ , ఎర్రారవి , వీరబాబు , తదితరులు పాల్గొన్నారు తదుపరి భైరువునిపాడు లో ఆ పార్టీ %దీజ% సెల్ రాష్ట్ర నాయకులు నూకాహానుమంతరావు ఇటీవల మోకాలు ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసి వారిని పరామర్శించారు అలాగే బోదులబండ గ్రామ నాయకులు తాటి కొండనాగేశ్వరరావు డెంగ్యూ జ్వరంతో బాధపడుతుంటే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

# తుక్కుగూడ మున్సిపాలిటీలో పరిశుభ్రతను పాటించని హొటళ్ల పై కొరడ...!





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో హోటళ్ల ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. శ్రీశైలం ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపుల పెద్ద పెద్ద బోర్డులతో వినియోగదారులకు ఆకర్షణీయంగా కనబడేటట్లుగ ముస్తాబు చేసి వినియోగదారులను ఆకర్షిస్తూన్నారు.కానీ పరిశుభ్రంగా ఉండవలసిన హోటళ్ళు ఈగలతో దోమలతో దర్శనమిస్తున్నాయి. తాజాగా తాజా టిఫిన్స్ హోటల్లో రావిర్యాల గ్రామానికి చెందిన వెంకటేష్ మధ్యాహ్నం భోజనం చేయడానికి వెళ్ళగా సాంబారులో రెండు ఈగలు ప్రత్యక్షమైనవి.ఇదేంటిదని కస్టమర్ వెయిటర్ ను అడుగగా.. దురుసుగా సమాధానం మిస్తూ ఈగలు పడటం మామూలే అని సమాధానం ఇచ్చాడు.కస్టమర్ వెంటనే తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ కు సమాచారం అందించగా వెంటనే స్పందించి తన సిబ్బందితో తాజ టిఫిన్స్ హోటల్లో తనిఖీలు చేయగా అక్కడ ఈగలు దోమలతో,వంట గదిలో కనిపించడంతో పాటు ప్లాస్టిక్ బ్యాకెట్లలో వండిన పప్పు,సాంబారు,కొన్ని కూరగాయలు కనిపించాయి హోటల్ సూపర్ వైజర్ ను పిలిచి మందలించిన కమిషన్.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి,పరిశుభ్రత పాటించకుండా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్నందుకు తాజా హొటల్ కు రూపాయలు 10,000/- జరిమాన మరియు పిస్త హౌస్ కు రూపాయలు10,000/- జరిమాన విధించి నట్టు తెలిపారు,ఇట్టి తనిఖీ లో ఆహార పదార్థాలపై ఈగలు, కీటకాలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోని ఆహార పదార్థాలు తాజాగా,నాణ్యతతో కూడినవి వినియోగదారులకు అందించాలని సూచించినారు.తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలో గల ప్రతి హొటల్ యజమానులు తమ హోటల్ ఆవరణలో శుభ్రత%శీ%గా ఉంచుకోవాలని,హొటల్స్ నుండి వచ్చే వ్యర్థాలను పురపాలక సంఘం ఆటోలకు అందించాలని తెలియజేసినారు మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడినచో జరిమానా విధించి పురపాలక చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకునబడునని హెచ్చరించారు. కార్యక్రమంలో కె.మల్లేష్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రశాంత్, వార్డు అధికారులు,సానిటేషన్ జవాన్ బి.నాగేష్ మరియు బిల్ కలెక్టర్స్ పాల్గొన్నారు.